క్లుప్తంగా

సంతోషిమాత సన్నిధిలో అసిస్టెంట్ కమిషనర్



అమ్మవారిని దర్శించుకుంటున్న ఏసీ చంద్రశేఖర్

శ్రీకాకుళం కల్చరల్: పాతశ్రీకాకుళంలో సంతోషిమాత అమ్మవారిని దేవదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎస్.భానుచంద్రశేఖర్ శుక్రవారం దర్శించుకున్నారు. అర్చకులు మోదుకూరి కిరణ్‌శర్మ నేతృత్వంలో అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో శ్రీచక్ర పూజలు చేశారు.

ఆదిత్యుని సన్నిధిలో బాలబ్రహ్మానంద సరస్వతి



అనివెట్టి మండపంలో బాలబ్రహ్మానంద సరస్వతి, శంకరశర్మ

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామిని శుక్రవారం ఇచ్ఛాపురం నైమిషారణ్య ఆశ్రమాధిపతి, హిందూ ధార్మిక సేవాసంస్థ వ్యవస్థాపకులు బాలబ్రహ్మానంద సరస్వతి దర్శించుకున్నారు.ఆలయ సంప్రదాయం ప్రకారం ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ అంతరాలయ దర్శనం చేయించారు. అనంతరం స్వామీజీ అనివెట్టి మండపంలో భక్తులకు అనుగ్రహభాషణం చేశారు. ఆదిత్య హృదయ ప్రవచనాలను వివరించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న ఎస్ఐ కామేశ్వరరావు

గార: ప్రజలు ప్రయాణాలు చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ఎస్.కామేశ్వరరావు అన్నారు. శుక్రవారం గార పోలీస్‌స్టేషన్‌లో సచివాలయ మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ స్థాయిలో మహిళలతో సమావేశాలు నిర్వహించాలన్నారు. ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ఓటీపీ నంబర్లు ఇవ్వడం, ఆన్‌లైన్‌లో జాబ్ అంటూ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. ప్రజలు తీర్థయాత్రలకు వెళ్లేటప్పుడు ముందస్తు సమాచారం ఇస్తే పోలీసులు భద్రతా పరమైన చర్యలు చేపడతారన్నారు. దేవాలయాల కూడళ్ల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు అమర్చేలా చూడాలన్నారు.

ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలి



మాట్లాడుతున్న కూన అచ్యుతరావు

ఎచ్చెర్ల క్యాంపస్: ఎంబీఏ పూర్తిచేసిన విద్యార్థులు ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ కోర్సు కోఆర్డినేటర్ డాక్టర్ కూన అచ్యుతరావు అన్నారు. వర్సిటీ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ సెమినార్ హాల్లో శుక్రవారం ఎంబీఏ విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు యువ మేనేజర్లుగా, యువ పారిశ్రామికవేత్తలుగా రాణించాలని ఆకాంక్షించారు. సానుకూల దృక్పథం, శ్రమించే తత్వం, వ్యక్తిగత క్రమశిక్షణ ఉంటే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. కార్యక్రమంలో బోధకులు డాక్టర్ నీలం సంతోష్ రంగనాథ్, డాక్టర్ చిన్న సుబ్బారావు, శివనాగేశ్వరరావు పాల్గొన్నారు.

అందుబాటులో ఖరీఫ్ విత్తనాలు



సమావేశంలో చర్చిస్తున్న సలహా మండలి సభ్యులు

శ్రీకాకుళం రూరల్: ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతు భరోసా కేంద్రాల ద్వారా 1556 క్వింటాళ్ల విత్తనాలను రైతులకు అందజేశామని ఎంపీపీ అంబటి నిర్మల తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీలుగు 15.7 క్వింటాళ్లు, కట్టజనుము 401 క్వింటాళ్లు, పిల్లిపెసర 1.6 క్వింటాళ్లు చొప్పున అందజేశామని వివరించారు. యూరియా 160 మెట్రిక్ టన్నులు, డీఏపీ ఎరువులు 86 మెట్రిక్ టన్నులను ఆర్‌బీకేల్లో నిల్వ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిట్టి జనార్దనరావు, ఏఎంసీ చైర్మన్ మూకళ్ల తాతబాబు, మండల వ్యవసాయాధికారి ఉషాకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మబంధువులకు వందనం

అర్హులను గుర్తించడం నుంచి పథకం మంజూరయ్యే వరకు ప్రతి దశలోనూ అండగా ఉంటూ వలంటీర్లు విశేషంగా సేవలు అందిస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రతి సర్వేను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. తమకు కేటాయించిన 50 కుటుంబాల్లో అర్హులైన ప్రతిఒక్కరికీ పథకాలు వర్తించేలా చొరవ తీసుకుంటూ లబ్ధిదారుల నుంచి ప్రశంసలు అందుకుంటున్నారు.

– శ్రీకాకుళం(పీఎన్‌కాలనీ)/ఎచ్చెర్ల క్యాంపస్/లావేరు/శ్రీకాకుళం రూరల్

ఆదుకున్నది వలంటీర్లే



నేను ఒంటరి, దివ్యాంగ, వృద్ధ మహిళను. కరోనా సమయంలో అన్ని రకాలుగా ఆదుకున్నది వలంటీర్ చిరంజీవే. ఇంటి నుంచి కదల్లేని సమయంలో ఇంటి వద్దకే రేషన్, మందులు, పెన్షన్ తీసుకురావడంతో పాటు కావాల్సిన అన్ని సరుకులు తీసుకొచ్చి సొంత కుటుంబ సభ్యుల్లా మెలిగారు. వలంటీరే లేకపోతే కరోనా సమయంలో ప్రాణాలతో బయటపడేదాన్ని కాదు. వలంటీర్ సేవలను మర్చిపోలేము.

– పొట్నూరు జయలక్ష్మి, హడ్కోకాలనీ, శ్రీకాకుళం

ఇంటికే పథకం..



ప్రభుత్వం అందజేస్తున్న ప్రతి ప్రభుత్వ పథకం ఇంటికి చేరుతుంది. గ్రామ వలంటీర్ సమాచారం ఇచ్చి దరఖాస్తు చేయిస్తున్నారు. దివ్యాంగ పింఛన్ ప్రతి నెలా ఒకటో తేదీనే మా వాలంటీర్ రాజు వచ్చి అందజేస్తున్నారు. అమ్మ ఒడి, డ్వాక్రా సంఘాల రుణమాఫీ, రేషన్..ఇలా ప్రతి పథకం ఇంటికే వచ్చి అందిస్తున్నారు. ఫోన్ చేస్తే స్పందిస్తున్నారు. ఇటు వంటి వ్యవస్థ అమలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి రుణ పడి ఉంటాం.

– పైడి మల్లేశ్వరరావు, ఫరీదుపేట, ఎచ్చెర్ల మండలం

సేవలు బాగున్నాయి..



నాకు అన్ని అర్హతలు ఉన్నా గతంలో పింఛన్ మంజూరు కాలేదు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక మాగ్రామానికి నియమించిన వలంటీరు కృష్ణవేణి ద్వారా వృద్ధాప్య పింఛన్‌కు దరఖాస్తు చేశాం. వెంటనే పింఛన్ మంజూరైంది. వలంటీర్లు బాగా సేవలు అందిస్తున్నారు.

– ధర్మవరపు పైడయ్య, కేశవరాయునిపురం, లావేరు మండలం

కష్టకాలంలో సేవలందించారు..



కరోనా వంటి కష్టకాలంలో వలంటీర్ అనిత మాకు ధైర్యంగా నిలిచింది. సచివాలయంలో పని నిమిత్తం ఎవరితోనైనా కబురు పంపితే తక్షణమే వచ్చి మాకు చేసిపెట్టేది. వలంటీర్ చేసిన సేవలు పట్ల మేమంతా రుణపడి ఉంటాం. ఆపద సమయంలో మీరు అధైర్య పడొద్దు...ధైర్యంగా ఉండాలంటూ మాకు భరోసా ఇచ్చింది మా వలెంటీర్లే.

– బొడ్డేపల్లి లక్ష్మి, భైరివానిపేట

రైతులకు పూర్తిస్థాయిలో సేవలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: రైతులకు పూర్తిస్థాయిలో ప్రభుత్వ సేవలు అందజేస్తున్నట్లు ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. ఎచ్చెర్ల మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖరీఫ్‌కు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విత్తనాలు, ఎరువులు అందజేయాలని, నిర్మాణంలో ఉన్న రైతు భరోసా కేంద్రాలు సకాలంలో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని, అర్హులైన వారికి వైఎస్సార్ జలకళ పథకం వర్తింపజేయాలని, పశువులకు సీజనల్ వ్యాధులు రాకుండా టీకాలు వేయాలని, పీఏసీఎస్ భవనం నిర్మాణం చేపట్టాలని, వ్యవసాయ విద్యుత్‌కు అంతరాయం లేకుండా చూడాలని, కొత్త కనెక్షన్లపై చర్చించారు. వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు బొడ్డేపల్లి సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండలి సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో అందరికీ న్యాయం



ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ, అధికారులు

గార: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులందరికీ న్యాయం జరుగుతుందని గార ఎంపీపీ గొండు రఘురామ్ అన్నారు. తూలుగు సచివాలయం పరిధిలో శుక్రవారం సర్పంచ్ కొయ్యాన సంధ్యానాగభూషణం అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి అనేక పథకాలు అందిస్తున్నామని, ఇంకా మిగిలిన వారికి పథకం అందాలన్నదే కార్యక్రమం ఉద్దేశమన్నారు. 11 రకాల ఉచిత సేవలు పొందాలని, ఆధార్ కేంద్రం కూడా పనిచేస్తుందని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, పీసగోపి, సుగ్గు మధురెడ్డి, ఎంపీడీఓ సంజీవ రమణయ్య, అంధవరపు బాలకృష్ణమూర్తి, యాళ్ల నారాయణమూర్తి, గంగు రామారావు, సుగ్గు మధురెడ్డి, పెదలాపు శ్రీరాములు, తమ్మిన అప్పలరాజు, గొల్లంగి వెంకటేశ్వర్లు, ఊట అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవకుడు సీఎం జగన్



లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందిస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): గత ప్రభుత్వాల్లో పాలకులు జేబులు నింపుకునే రాజకీయాలు చేసేవారని, అందుకు భిన్నంగా ప్రస్తుత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం ప్రజలకు సేవలందించాలన్న తాపత్రయంతో పాలన చేస్తున్నారని వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. శ్రీకాకుళం నగరంలోని దండివీధి, ఏపీ హెచ్‌బీ కాలనీ సచివాలయం పరిధిలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 1.6 కోట్ల కుటుంబాలకు సేవలు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ చల్ల ఓబులేసు, ఏసీపీ రమణమూర్తి, వైఎస్సార్ సీపీ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి, కర్నేన హరి, డాక్టర్ శ్రీనివాస పట్నాయక్, కర్రి రంగాజీదేవ్ తదితరులు పాల్గొన్నారు.

పీజీసెట్‌లో ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

శ్రీకాకుళం న్యూకాలనీ: పోస్ట్ గ్రాడ్యుయేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపీ పీజీసెట్)-2023 ఫలితాల్లో సిక్కోలు విద్యార్థులు సత్తాచాటారు. వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం వెలువడిన ఈ ఫలితాల్లో పలువురు విద్యార్థులు టాప్ ర్యాంకులు సాధించి సత్తాచాటారు. టాప్ ర్యాంకులు సాధించినవారిలో మెజారిటీ విద్యార్థులు శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో చదువుతున్నవారు కావడం విశేషం. టి.రాజశేఖర్ (కెమిస్ట్రీ 1వ ర్యాంక్), ఎస్‌జె అశోక్‌తేజ (కెమిస్ట్రీ 12వ ర్యాంక్), సీహెచ్ రామకృష్ణ (జువాలజీ 8వ ర్యాంక్), డి.అక్షయ్‌కుమార్ (ఇంగ్లీష్ 14వ ర్యాంక్) ప్రతిభ కనబరిచారు.

నీటి నిల్వతోనే దోమల వ్యాప్తి



సూచనలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో లక్ష్మీతులసీ

గార: వర్షపు నీరు నిల్వ లేకుండా చూస్తే దోమల వ్యాప్తి తగ్గుముఖం పడుతుందని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ లక్ష్మీతులసీ అన్నారు. శుక్రవారం శ్రీకూర్మం మేజర్ పంచాయతీలోని ఎస్.మత్స్యలేశంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీటి నిల్వలు ఉన్న చోట డెంగీ దోమలు వృద్ధి చెందుతాయన్నారు. టైర్లు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ డబ్బాలు ఆవాసాలుగా మారుతాయని చెప్పారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి పద్మావతి, సూపర్‌వైజర్లు ప్రభాకర్, సూర్యకుమారి, తాయారు పాల్గొన్నారు.

ప్రజల చెంతకే పాలన



ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల చెంతకే పాలన తీసుకొచ్చి సమస్యలు పరిష్కరిస్తున్నామని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. రణస్థలం మండలం కొవ్వాడ మత్స్యలేశం గ్రామ సచివాలయంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ధ్రువీకరణ ప్రతం కావాలన్నా క్షణాల్లో గ్రామ సచివాలయాల ద్వారా అందించే బృహత్తరమైన కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. 11 సేవలు సత్వరమే అందించేందుకు గ్రామ సచివాలయంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా పనులు జరిగేవి కావని గుర్తు చేశారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు రేషన్ కార్డులు, ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సనపల కిరణ్‌కుమార్, మండల ప్రత్యేకాధికారి బి.దుర్గారావు, ఎంపీడీఓ ఆర్.వి.రమణమూర్తి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, నాయకులు మహంతి పెదరామినాయుడు, చిల్లా వెంకటరెడ్డి, మైలపల్లి కామరాజు, బడి రాంబాబు, అల్లిపల్లి రాముడు, మైలపల్లి పట్టయ్య, జగ్గులు, గురువులు, చీకటి నర్సింహమూర్తి, అల్లిపల్లి సత్తిరాజు, అల్లిపల్లి అప్పన్న, పైడితల్లి, ఈసరయ్యలు, రాముడు, దుమ్ము శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం



పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన పంపుసెట్‌ను ప్రారంభిస్తున్న ఎస్ఐ

శ్రీకాకుళం అర్బన్: లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ సేవలు అభినందనీయమని ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ బలివాడ గణేష్ అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో లయన్స్‌క్లబ్ ఏర్పాటు చేసిన మంచినీటి పంపుసెట్‌ను శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ మెంటార్ నటుకుల మోహన్, అధ్యక్షుడు పొన్నాడ రవికుమార్, జోన్ చైర్‌పర్సన్ బాడాన దేవభూషణరావు, ప్రతినిధులు టి.రాంగోపాల్, శిల్లా మణి, ఊన్న కిరణ్, కామేష్, పి.చరణ్, రాజు, లయన్స్ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ సునీల్, రామ్మోహన్ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు



సాగుపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

జి.సిగడాం : వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటిస్తూ ప్రకృతి సేద్యం చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రైనర్ కృష్ణ అన్నారు. శుక్రవారం సంతవురిటిలో బత్తుల రాంబాబు వ్యవసాయ క్షేత్రంలో కూరగాయల సాగుపై అవగాహన కల్పించారు. ఘన, ద్రవ, జీవామృతాలతో పంటలను సాగు చేసుకోవాలన్నారు. వర్మీకంపోస్టు యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు పచ్చిరొట్ట ఎరువులతో భూమి సారవంతమవుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ రాజేశ్వరమ్మ పాల్గొన్నారు.

వలంటీర్ వ్యవస్థ అద్భుతం

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): నవ్య ఆలోచనకు, సవ్యమైన కార్యాచరణకు సీఎం జగన్‌మోహన్ రెడ్డి వలంటీర్ వ్యవస్థ ప్రవేశపెట్టారని మాజీ ఎంపీ డి.వి.జి.శంకరరావు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ప్రకటన విడుదల చేశారు.

శాకంబరిగా రాజరాజేశ్వరీదేవి



శ్రీకాకుళం కల్చరల్: గుజరాతిపేటలోని రాజరాజేశ్వరీ మహా త్రిపుర సుందరి పీఠంలో ఆషాఢ మాసం సందర్భంగా అమ్మవారిని శాకంబరిగా శుక్రవారం అలంకరించారు. పీఠం నిర్వాహకులు పెంట రామచంద్రశేఖరశర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. జగద్గురు ఆదిశంకరాచార్య సనాతన సాహిత్య సాధన మండలి సభ్యులు, పీఠం భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నర్సీపట్నం(అనకాపల్లి జిల్లా): నర్సీపట్నం మున్సిపాలిటీ కృష్ణాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. టౌన్ సీఐ ఎన్.గణేష్ అందించిన వివరాలు... శ్రీకాకుళానికి చెందిన పి.వెంకటరమణ(56) అచ్యుతాపురంలోని ప్రైవేట్ కంపెనీలో మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం స్నేహితుడితో కలిసి బైక్‌పై నాతవరం వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగింది. బైక్, కారు ఢీ కొనడంతో వెంకటరమణ తీవ్రంగా గాయపడ్డాడు. 108 వాహనంలో ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో విశాఖ కేజీహెచ్‌కు తీసుకువెళ్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

శాస్త్రీయంగా బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ

శ్రీకాకుళం పాతబస్టాండ్: బయోమెడికల్ వ్యర్థాలను శాస్త్రీయంగా వేరు చేయాలని కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బయో మెడికల్ వ్యర్థాలను మునిసిపల్ వ్యర్థాలతో జతచేయకుండా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీఎంహెచ్‌ఓ బి.మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలవాలి



లావేటిపాలెంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

- గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే కిరణ్

లావేరు: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ పాలన సాగిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు మళ్లీ అండగా నిలవాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. లావేరు-2 సచివాలయం పరిధిలోని లావేటిపాలెంలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ బుక్‌లెట్‌లు అందజేశారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు కతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.సురేష్‌కుమార్, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ మీసాల సీతన్నాయుడు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, ప్రధాన కార్యదర్శి దేశెట్టి తిరుపతిరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు లుకలాపు శ్రీనివాసరావు, అలుపున రమణమ్మ, రణస్థలం ఎఫ్ఎస్‌సీఎస్ మాజీ అధ్యక్షుడు బొంతు సూర్యనారాయణ, లావేరు సర్పంచ్ ఉర్లాపు లక్ష్మీ, లావేరు-2, 1 ఎంపీటీసీలు ఇనపకుర్తి సతీష్, దోకల రాధ, సచివాలయ కన్వీనర్లు లంకలపల్లి భాస్కరరావు, మహదాసు చక్రధరరావు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు షేక్‌చాన్‌బాషా, ఏపీ అర్బన్ ఫైనాన్సు కార్పొరేషన్ డైరెక్టర్ కింతలి రమేష్ బాబు, ఎంఈఓ ఎల్.ఈశ్వరరావు, ఏవో డి.మహేష్ నాయుడు,పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు ఎల్.అప్పన్న, బి.శివబాబు, వైకేపీ ఏపీఎం బి.మాధవీలత, ఉపాధి ఏపీవో ఆర్.సత్యవతి, నాయకులు ఇనపకుర్తి రాంబాబు, లంకలపల్లి గోపి, సగరపు విశ్వనాథం, భూర గొల్ల, భైరి ఆదినారాయణ, ఇనపకుర్తి శేఖర్, కొండక ప్రసాద్, తార అప్పలరాజు, లంకలపల్లి శంకరరావు, సాదే దుర్గారావు, పైడి దాము, ఇనపకుర్తి చలపతి, కొండక త్రినాథ్, లంకలపల్లి రాజబాబు, ఇనపకుర్తి సురేష్, భైరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పాటల పోరాట యోధుడు గరిమెళ్ల



శ్రీకాకుళం అర్బన్:గరిమెళ్ల విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న కమిటీ ప్రతినిధులు

శ్రీకాకుళం అర్బన్: భారత స్వాతంత్య్ర పోరాటంలో బ్రిటీష్ పాలకులపై పాటలనే ఈటెలుగా విసిరిన గొప్ప పోరాట యోధుడు గరిమెళ్ల సత్యనారాయణ అని న్యాయవాది కొంక్యాణ సుభాష్ అన్నారు. గరిమెళ్ల సత్యనారాయణ జయంతి సందర్భంగా శుక్రవారం శ్రీకాకుళం శాంతినగర్‌కాలనీలోని గాంధీ మందిరంలో గరిమెళ్ల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డా.బి.ఆర్.అంబేడ్కర్ యూనివర్సిటీ జర్నలిజం విభాగాధిపతి తిరుపతిరావు మాట్లాడుతూ జాతీయ ఉద్యమంలో కలం, గళం ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేసి బ్రిటీష్‌పాలకులను తరిమికొట్టిన గొప్ప యోధుడు గరిమెళ్ల అని కొనియాడారు. అనంతరం విశ్రాంత తెలుగు పండితుడు పైడి హరనాథరావు గరిమెళ్లపై తాను రచించిన గేయాలను ఆలపించారు. కార్యక్రమంలో గాంధీ మందిర కమిటీ ప్రతినిధులు జామి భీమశంకరరావు, బరాటం లక్ష్మణరావు, నటుకుల మోహన్, వి.జగన్నాథంనాయుడు, మెట్ట అనంతభట్లు, కొంక్యాణ వేణుగోపాల్, కొంక్యాణ మురళీధర్, ఎంవీఎస్ఎస్ శాస్త్రి, బాడాన దేవభూషణరావు, పొన్నాడ రవికుమార్, కొంక్యాణ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం కల్చరల్: గరిమెళ్ల విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న తెరవే సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: ప్రముఖ స్వాతంత్య్ర సమర యోధుడు, సాహితీవేత్త గరిమెళ్ల సత్యనారాయణ జయంతి సందర్భంగా తెలుగు రచయితల వేదిక సభ్యులు ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెరవే కార్యదర్శి ఆర్.వి.రమణమూర్తి మాట్లాడుతూ తన కలం, గళంతో తెల్లదొరలను ఎదిరించిన విప్లవ వీరుడు గరిమెళ్ల అని కొనియాడారు. కార్యక్రమంలో కొప్పల భానుమూర్తి, తలగాన లింగరాజు, డాక్టర్ కోమలరావు, డబ్బీరు గోవిందరావు, ఐఎన్‌డీ ప్రసాద్, పూడి జనార్దనరావు, ఎం.శ్రీనివాసరావు, భోగెల ఉమామహేశ్వరరావు, ఎస్.ఈశ్వరరావు, సీహెచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జీఎస్‌టీ చెల్లించకపోతే కఠిన చర్యలు



మాట్లాడుతున్న కమర్షియల్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ రాణీమోహన్

శ్రీకాకుళం అర్బన్: నిబంధనల మేరకు జీఎస్‌టీ చెల్లించని వ్యాపారసంస్థలపై కఠిన చర్యలు తప్పవని కమర్షియల్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ రాణీమోహన్ అన్నారు. శ్రీకాకుళం చిన్నబజారురోడ్‌లోని వస్త్ర వ్యాపారుల సంఘ భవనంలో శ్రీకాకుళం సర్కిల్ కమర్షియల్ టాక్స్ శాఖ పరిధిలోని వస్త్ర, రెడిమేడ్ వర్తకులతో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మకాలపై నెలవారీ, మూడు నెలలకు చెల్లించాల్సిన పన్నులలో పెరుగుదల నమోదు కావడం లేదని చెప్పారు. సమావేశంలో వస్త్ర, రెడి మేడ్ వర్తకుల సంఘ నాయకులు పట్నాల శ్రీనివాసరావు, ఎన్‌జీవో సంఘ రాష్ట్ర సహాధ్యక్షుడు చౌదరి పురుషోత్తమనాయుడు, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ డి.ప్రతిభాదేవి, జీఎస్‌టీవో బడియా కామరాజు, ఏఈవో ఆర్.వేణుగోపాల్, సంఘ నాయకులు చంద్ర, శిల్లా వేణుగోపాల్, దేవర శెట్టి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

18 గ్రామాల్లో సమగ్ర భూముల సర్వే పూర్తి



మాట్లాడుతున్న తహసీల్దార్ దిలీప్‌చక్రవర్తి

లావేరు: మండలంలోని 18 గ్రామాల్లో సమగ్ర భూముల సర్వే పూర్తయిందని తహసీల్దార్ ఎస్.దిలీప్‌చక్రవర్తి అన్నారు. కేశవరాయునిపురంలో శుక్రవారం సమగ్ర భూముల సర్వేపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొండకుంకాం, పెదలింగాలవలస, జీజీవలస, నాగంపాలెం, వేణుగోపాలపురం, వెంకటరావుపేట, శీర్లపాలెం, సుభద్రాపురం, గోవిందపురం, భరిణికాం, సీహెచ్ అగ్రహారం, బుడతవలస, కేశవరాయునిపురం, లోపెంట, నీలాపురం, పోతయ్యవలస, రావివలస, శిగురుకొత్తపల్లి గ్రామాల్లో సర్వే పూర్తయినట్లు వివరించారు. డీఎల్ఆర్ ఆధారంగా రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పైడి అనిల్, వీఆర్‌ఓ టి.లక్ష్మణరావు, సర్వేయర్ రఘునాథరావు పాల్గొన్నారు.